శివశక్తి
ఆధ్యాత్మిక చైతన్య వేదిక

దేశం కోసం.. ధర్మం కోసం..!

# చట్టం తెలుసుకో...
# హిందూ సోదరా



భారతరత్న

**బాబా సాహెబ్**

**డా॥ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్**

భారత రాజ్యాంగ నిర్మాత

# చట్టం తెలుసుకో హిందూ సోదరా...

1. మతం మారిన షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తి షెడ్యూల్డు కులాల వ్యక్తిగా పరిగణింపజాలడని ఆంధ్రప్రదేశ్, హైకోర్టు 1977లో తీర్పునిచ్చింది. (Alt 1977, 282) క్రైస్తవ మతాన్ని స్వీకరించిన షెడ్యూల్డు కులాలవారు షెడ్యూల్డు కులాల ప్రయోజనాలను పొందజాలరని సుప్రీంకోర్టు 1986లో తీర్పునిచ్చింది (Alt 1986, Sc. 733).
2. నీ భార్య గానీ, భర్త గానీ మతం పుచ్చుకున్నా లేదా కూటములకు వెళుతున్నా నువ్వు ఆమె/అతని నుండి విడాకులు పొందవచ్చు. సెక్షన్లు 13(1)ii (హిందూ వివాహ చట్టం).
3. నీ భార్య గాని, తల్లి గానీ, కుమార్తె గానీ క్రైస్తవ కూటములు వెళుతున్నారా? వీరికి మనోవర్తి చెల్లించనక్కరలేదు. సెక్షన్ 18(3) of Act 78 of 1956.
4. నీ కొడుకు గానీ, కోడలు గానీ ఇతర మతం పుచ్చుకున్నాక పిల్లల్ని కంటే వారికి తాత ఆస్థిలోగాని, మరి ఏ ఇతర హిందూ బంధువుల నుండి గాని, వారసత్వపు హక్కుగానీ, వాటా పంచమని అడిగే హక్కుగాని లేదు.
5. తల్లిదండ్రులు మతం మారినట్లైతే వారు పిల్లలకు, పిల్లల ఆస్థికి గార్డియన్‌గా (సంరక్షులుగా) ఉండే హక్కు కోల్పోతారు. (సెక్షన్ 6 హిందూ మైనార్టీ & గార్డియన్ షిప్ చట్టం) అటువంటప్పుడు దగ్గర బంధువులు గానీ, చుట్టుప్రక్కల హిందువులు గానీ స్వచ్ఛందంగా ముందుకు వస్తే సంబంధిత జిల్లా కోర్టు ఆ పిల్లలకు సంరక్షకులుగా కోర్టు నియమిస్తుంది. అంతే కాదు పిల్లలను మతం మార్చడానికి ప్రయత్నం చేస్తుంటే ముందుగా ఎవరైనా కోర్టుకు వస్తే మైనర్లను మతం మార్చకుండా సివిల్ కోర్టులకు తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చే హక్కు వుంది.
6. మతం పుచ్చుకున్న BC (A-B-D) గ్రూపులవారు OC లుగా పరిగణించబడతారు. ఇదే విధంగా మతం పుచ్చుకున్న SC లు BC (C)లు గాను పరిగణించబడతారు. ముస్లిం మతం పుచ్చుకున్న SC లు OC లుగా పరిగణించబడతారు. అలాగే క్రైస్తవ లేదా ఇస్లాం మతం పుచ్చుకున్న ST లు OC లుగా పరిగణింపబడతారు. G.O.M.S.No. 1973 (Education Dept. Dt. 23-09-1970).
7. మతం మార్చుకొని కూడా అబద్ధాలు చెప్పి SC, ST, BC రిజర్వేషన్ సౌకర్యాలు ప్రభుత్వం నుండి పొందుతున్న వాళ్ళపై సెక్షన్ 420 IPC ప్రకారం చీటింగ్ కేసులు పెట్టి విచారించి శిక్షించుట ద్వారా ప్రభుత్వ ధనాన్ని కాపాడవచ్చు.
8. SC, ST, BC కోటాలో ఉద్యోగం సంపాదించిన తరువాత మతం మారి చర్చికి వెళ్ళడం ప్రారంభిస్తే BC (C) లుగా అవుతారు. వారు ఇంకా మతం మారిన తరువాత కూడా SC రిజర్వేషన్ సౌకర్యం పొందుతూ ఉంటే వారిపై ఎవరైనా తగిన ఆధారాలతో చీటింగ్ కేసు పెట్టవచ్చు. ఇటువంటి సమాచారం మీ వద్ద ఉంటే పోలీసు వారికి ఫిర్యాదు పంపి తగు చర్యలు కొరకు ఒత్తిడి తీసుకురండి.

శివశక్తి
ఆధ్యాత్మిక చైతన్య వేదిక

9. మత విశ్వాసాలను కించపరచడం, ఆహ్వానం లేని ఇంటికి వెళ్ళడమే కాకుండా మత ప్రచారం పేరుతో ఇతర మత విశ్వాసాలను, భావనలను రాతలు, మాటలు, చేతల ద్వారా అవమాన పరిచినా, కించపరిచే ప్రయత్నం చేసినా భారతీయ శిక్షా స్మృతి సెక్షన్ 295(A) ప్రకారం మూడేళ్ళ వరకు జైలు శిక్ష లేక జరిమానా లేక జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉంది.

10. IPC సెక్షన్ 153 (ఎ) ప్రకారం దేవాలయాల సమీపంలో వైషమ్యాలు రెచ్చగొడుతూ ప్రశాంత సామరస్య వాతావరణాన్ని భగ్నం చేస్తూ ఇతర మతస్తులు హిందూ దేవాలయ గోడలపై మత ప్రచారం రాతలు/పోస్టర్లు అంటించడం, రోడ్లపై సంచరిస్తూ మత ప్రచారం, బల ప్రదర్శన కూడా నేరం. నేరానికి అయిదేళ్ళ వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేక జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం.

11. IPC 153 (బి) ప్రకారం జాతీయ సమగ్రత విషయంలో విదేశీయులను, విదేశీ మతాలను పొగుడుతూ జాతీయ సమగ్రతపై నమ్మకం, విశ్వాసం లోపించేలా దేశ సార్వభౌమాధికారం, దేశ సమగ్రతపై విధేయత కోల్పోయేలా ఉపన్యాసాలు, రచనలు, ప్రకటనలు చేసినా ప్రజల మధ్య అపోహలు, విద్వేషాలు రగిలించి శత్రుత్వభావం పెంచడం చేస్తే మూడేళ్ళ వరకు జైలు శిక్ష లేక జరిమానా లేక రెండూ విధించవచ్చు.

12. అనుమతులు లేని సంఘానికి ప్రార్ధనా మందిరాలకు ఇంటిని అద్దెకిస్తే IPC సెక్షన్ 154 ప్రకారం ఆ స్థల యజమాని మరియు ఆ సంఘం/ ప్రార్థనా మందిరం నడుపు అద్దెదారుడు ఇద్దరూ శిక్షార్హులే.

13. GO.Ms No. 376 Dated 29-11-2012,ఆంధ్రప్రదేశ్13 of 1994 జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా మత సంబంధ కట్టడములు నిషేధము, నివాసానికి / వ్యాపారం కోసం అనుమతి తీసుకున్న నిర్మాణాలలో ప్రార్ధనా మందిరాలు నడిపితే సంబంధిత అధికారులు వాటిని తొలగించవచ్చు.

14. హిందూ మతం వదలి క్రైస్తవ మతం పుచ్చుకున్న SC, ST లు రిజర్వు స్థానాల్లో పోటీ చేయరాదు. వారు BCల రిజర్వు స్థానాల్లోనే పోటీ చేయవలసి ఉంటుంది. అలా కాకుండా SC రిజర్వ్ స్థానంలో పోటీ చేస్తే వారిపై చీటింగ్ కేసు పెట్టవచ్చు. ఫిర్యాదు కలెక్టరుకు మరియు సంబంధిత సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు పంపించండి.

15. హిందూ మతం నుండి క్రైస్తవ మతం లోనికి మారిన SC, ST లు ఇతరులపై SC/ ST అట్రాసిటీ కేసు పెట్టుటకు అనర్హులు.

16. విదేశీయులు విజిటర్ వీసాపై వచ్చి క్రైస్తవ మత ప్రచారం చేయడం, క్రైస్తవ మత పరమైన ఉపన్యాసాలు చేయడం నేరం, దేశద్రోహం. మన దేశం మత ప్రచారం కోసం వీసా ఇవ్వవు. అలాంటివారిపై పోలీస్ కేసు పెట్టవచ్చు.

17. 1976 సం॥ నుండి మన దేశంలో విదేశీ విరాళము నియంత్రణ చట్టం (ACT 49/ 1976) అమలులో ఉంది. స్వచ్ఛంద సేవా సంస్థల పేరుతో ఇతర దేశాల నుండి వస్తున్న డబ్బు మత మార్పిడిలకు ఉపయోగించడం ఈ చట్ట ప్రకారం నేరం కాబట్టి అటువంటి సంస్థలను గుర్తించి జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయవచ్చు.

18. ప్రార్థనలతో, కొబ్బరి నూనెతో రోగాలు నయం చేస్తాం అంటూ ప్రచారం చేయడం డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్ ACT No. 21 of 1954, డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ 2008 ప్రకారం నేరం. క్రైస్తవులుగా మారి కూడా SC రిజ్వేషన్లు పొందుతున్న వారి వివరాలు ఆధారలతో ఉదా:- ఇంటిలో పెట్టుకున్న క్రైస్తవ ఫొటోలు, బైబిల్ పట్టుకొని చర్చిలోనికి వెళ్తున్న లేదా బయటకు వస్తున్న ఫొటోలు, వీడియోలు, క్రైస్తవ వాక్యాలు ముద్రించిన వివాహ శుభలేఖలు, గృహప్రవేశ, పదవీ విరమణ, మరణ మొదలగు శుభ, అశుభ కార్యక్రమముల ఆహ్వాన పత్రాలు (ఇన్విటేషన్‌లు), వాహనాలపై క్రైస్తవ మత ప్రచార బొమ్మలు ఫొటోలు, వీడియోలు మొదలగు వివరాలు సేకరించి ఈ 420 గాళ్ళపై పోలీస్ కేసు పెట్టి, ఉద్యోగి అయితే సంబంధిత శాఖ పై అధికారులకు (విద్యార్థి అయితే విద్యాశాఖ/ యూనివర్శిటీ/కళాశాల యాజమాన్యానికి) MRO గారికి జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తూ ఎకనాలెడ్జిమెంట్ ఉండేలా రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపాలి. ఒకవేళ పై అధికారులెవరూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనక పోయినట్లయితే ఈ ఆధారాలు, ఎకనాలెడ్జిమెంట్ ఫొటోస్టాట్లు పూర్తి సమాచారము జతపరిచి కోర్టులో కేసు వేస్తే విచారించి తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోర్టువారు సదరు అధికారులను ఆదేశిస్తారు.

**కనుక రండి...! కదలి రండి..!!**
**కులాలకు, వర్గాలకు అతీతంగా హిందువులంతా కలిసి పనిచేద్దాం.**
**రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా న్యాయపరంగా**
**మన హిందూ ధర్మంపై జరుగుతున్న దాడిని అడ్డుకుందాం....**
**మనదేశాన్ని ధర్మాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్క హిందువుది.**
**జైహింద్ ... జై సనాతన ధర్మం..**


## జై శివశక్తి... జాయిన్ శివశక్తి...

సెల్ : **7288809222, 7569467996, 8886600412**

**www.shivashakthi.org** **youtube.com/shivashakthi**

**https://m.facebook.com/BharathaShivashakthi**

**9381625183**